RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి87 పేజీలు 04 బుధవారం10 సెప్టెంబర్ 2025



## మళ్లీ తెలంగాణలో భారీ వర్షాలు..

మన సాక్షి గొంతుక డెస్క్ వాతావరణశాఖ కీలక అప్‌డేట్ ఇచ్చింది. తెలంగాణలో మళ్లీ భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. మంగళవారం నుంచి శనివారం వర్షాలు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉన్న ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని, సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని.. ఎత్తుకు వెళ్లే కొద్దీ దక్షిణ దిశగా వంగి ఉందని పేర్కొంది

## లై డిటెక్టర్ టెస్టుకు సిద్ధం

మన సాక్షి గొంతుక డెస్క్ రేసు కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తాను మొదటి నుంచి ఫార్ములా ఈ రేసు కేసు లొట్టపీసు కేసు అనే చెబుతున్నానని కామెంట్ చేశారు.ఒకవేళ రేసు నిర్వహణలో అవకతవకలు జరిగి ఉంటే.. దమ్ముంటే సర్కార్ తనతో పాటు సీఎం రేవంత్ రెడ్డి కి మీడియా ఎదుటే లై డిటెక్టర్ టెస్ట్ చేయించాలని సవాల్ విసిరారు. అప్పుడు ఎవరు అబద్ధాలు ఆడుతున్నారో తేలుంతుందని అన్నారు. చార్జిషీట్ అనేది ప్రొసీజర్‌లో ఓ భాగమేనని కొట్టిపడేశారు. ఫార్ములా ఈ-కార్ కేసు లొట్టపీసు కేసని.. 'దూద్ కా దూద్.. పానీ కా పానీ' అవ్వడం పక్కా అని అన్నారు. ఫార్ములా ఈ-రేసు నిర్వహణలో ఒక్క రూపాయి కూడా ఎక్కడా తారుమారు కాలేదని, స్కాం లేదు మన్నూ లేదని కేటీఆర్ కామెంట్ చేశారు.



## కొత్త ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

మన సాక్షి గొంతుక డెస్క్ భారత 17వ ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణ ఎన్నికయ్యారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి.. కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై విజయం సాధించారు.ఎన్నికల్లో సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు వచ్చాయి. సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలు మంగళవారం జరిగాయి. ఎన్నికల్లో మొత్తం 767 మంది ఎంపీలు ఓటు వేశారు. ఇందులో లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఉన్నారు. ఎన్డీయే అభ్యర్థి అయిన సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా.. కూటమి అభ్యర్థి అయిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి. 17 మంది ఎంపీలు గైర్హాజరవగా.. 15 ఓట్లు చెల్లకుండా పోయాయి. ఎలక్టోరల్ కాలేజీలో మొత్తం 781 మంది సభ్యులు ఉన్నారని రాజ్యసభ సెక్రటరీ తెలిపారు. ఎన్నికల్లో 767 మంది సభ్యులు ఓటు వేశారని.. 752 చెల్లుబాటు అయ్యాయని ఆయన తెలిపారు. విజయానికి 377 ఓట్లు అవసరమని వివరించారు.




## నేపాల్ ప్రధాని రాజీనామా



మన సాక్షి గొంతుక డెస్క్ సైన్యం సూచనతో నేపాల్ ప్రధాని కే పీ శర్మ ఓలి ప్రధాని పదవి నుంచి తప్పుకున్నారు. ఆయన తన రాజీనామాసమర్పించారు.నేపాల్‌లో జెన్ జెడ్ యువత ఆధ్వర్యంలో జరిగిన నిరసన ప్రదర్శనలు దేశ రాజకీయాలను తలకిందులు చేశాయి. సోషల్ మీడియా ఆంక్షలు, అవినీతి ఆరోపణలు, ప్రభుత్వ విధానాలపై అసంతృప్తి పెరిగిన నేపథ్యంలో ప్రధాని ఓలి అధికారం నుంచి తప్పుకోకతప్పలేదు.

## సీఎం రేవంత్ చెప్పేవన్నీ అబద్ధాలే




మన సాక్షి గొంతుక డెస్క్ రేవంత్ రెడ్డి నోరు విప్పితే అబద్ధాలు తప్ప ఏం లేదని రుజువయిందని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు.కేసీఆర్ కట్టిన కాళేశ్వరం నీళ్లతోనే సీఎం రేవంత్ రెడ్డి.. మూసీ ప్రాజెక్టును చేపట్టారని ఎద్దేవా చేశారు. మూసీకి ఎల్లంపల్లి శ్రీపాదసాగర్ నీళ్లు వస్తున్నాయని రేవంత్ పచ్చి అబద్ధాలు చెప్పారంటూ మండిపడ్డారు.కాళేశ్వరం ప్రాజక్టులో భాగంగానే మల్లన్నసాగర్‌కు నీళ్లు వస్తున్నాయన్నారు హరీష్ రావు. కేసీఆర్ నిర్మించిన మల్లన్నసాగర్ హైదరాబాద్‌కు వరంగా మారిందని స్పష్టం చేశారు. నిజాలు ఒప్పుకుని.. ప్రజలకు క్షమాపణలు చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన డిమాండ్ చేశారు. అన్నీ వదిలేసి.. నడి బజారులో నిలబడినట్లుగా ముఖ్యమంత్రి తీరు ఉందంటూ నిప్పులు చెరిగారు.

## జైళ్ల శాఖలో ఏఐ నిఘా వ్యవస్థ




మన సాక్షి గొంతుక డెస్క్ జైళ్ల శాఖ డ్యూటీ మీట్‌ల చరిత్రలో తొలిసారిగా ఏఐ-ఆధారిత నిఘా వ్యవస్థలు, డ్రోన్‌లు, స్కానర్లు, నిషిద్ధ వస్తువులను గుర్తించే సాంకేతికతలు, రోబోటిక్స్ అధునాతన సమాచార నిర్వహణ సాఫ్ట్‌వేర్ ప్రవేశ పెట్టడం పట్ల జైళ్ల శాఖ పనితీరు మెరుగుపడుతుందనిగవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. ఖైదీల సృజనాత్మకత, క్రమశిక్షణ , నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించే వివిధ రాష్ట్రాల నుంచి జైలులో తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శనలో ఏర్పాటు చేయడం మంచి పరిణామమన్నారు.

మన సాక్షి
గొంతుక
బుధవారం10 సెప్టెంబర్ 2025

## జిల్లా బెస్ట్ టీచర్ అవార్డు 2025"

# గ్రహీత కంది రవీందర్ రెడ్డి



మన //సాక్షి// గొంతుక// గోదావరిఖని//గోదావరిఖని రామగుండం కార్పొరేషన్ ఏరియా : 1990వ సంవత్సరంలో కోల్ బెల్ట్ ప్రాంతంలో గీతాంజలి హై స్కూల్ స్థాపించి 35 సంవత్సరాలుగా విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తూ ఎందరో విద్యార్థులను జాతి నిర్మాతలుగా, మేలి రత్నాలుగా తీర్చిదిద్దుతూ అహర్నిశలు కృషి చేస్తు న్నగీతాంజలి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గణిత బోధకులు కంది రవీందర్ రెడ్డి విద్యారంగంలో చేసిన సేవలకు గుర్తింపుగా పెద్దపల్లి జిల్లా ఉత్తమ ఉపాధ్యా యులుగా నేడు కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా జిల్లా విద్యాధికారి సమక్షంలో అవార్డు తీసుకోవడం జరిగింది. ఈ ఎంపిక పట్ల పలువురు ప్రధానోపాధ్యా యులు, మేధావులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు.పోషకులు మరియు విద్యార్థిని విద్యార్థులు అభినందన లు తెలియజేశారు.

## ఎన్టిపిసి గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో బీఎంఎస్

# నామినేషన్ పత్రాల సమర్పణ



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ పెద్దపల్లి జిల్లాఎన్టిపిసి రామగుండం%-% తెలంగాణ ప్రాజెక్టులో గుర్తింపు యూనియన్ ఎన్నికలు 2025 సెప్టెంబర్ 25న జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో భారతీయ మజ్దూర్ సంగ్ అనుబంధం గల ఎన్టిపిసిభారతీయ మజూర్ సంఘ్ ప్రతినిధులు సోమవారం నామినేషన్ పత్రాలను సమర్పించారు. 2025 సెప్టెంబర్ 8వ తేదీ మధ్యాహ్నం 12:15 గంటలకు, ఎన్నికల అధికారి మరియు అదనపు జనరల్ మేనేజర్ (హెచ్ఆర్) శ్రీ బిజయ్ కుమార్ సిగ్దర్ కి యూనియన్ తరపున నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ఎన్. సాగర్ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ గొల్ల తో పాటు వారి ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. నామినేషన్ సమర్పణ కార్యక్రమం ఉత్సాహంగా, విశ్వాసపూర్వక వాతావరణంలో జరిగింది. ముందుగా టౌన్షిప్ లోని బిఎంఎస్ కార్యాలయం నుంచి కార్యకర్తలు నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కేడియం బిల్డింగ్ వరకు బైక్ ర్యాలీ కొనసాగింది.బీఎంఎస్ యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ %-% "కార్మిక హక్కుల రక్షణ, పారదర్శక పాలన, అభివృద్ధి%% సంక్షేమాలు మా ప్రధాన అజెండా. ఈ ఎన్నికల్లో కార్మికుల నమ్మకం, ఆశీస్సులు మాతో ఉంటాయి" అని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే ఆశీస్సులు అందుకున్న

# ప్రవీణ్ ముదిరాజ్

### యువత కృషి పార్టీ బలానికి పునాది ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 9 (మన సాక్షి గొంతుక): ప్రవీణ్ ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ను కలిసి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆరోగ్యం, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ "మన పార్టీ యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం హర్షణీయం. యువ నాయకులు బాధ్యతతో, క్రమశిక్షణతో ముందుకు వస్తే పార్టీకి కొత్త ఉత్సాహం కలుగుతుంది. ప్రజలతో మమేకమై పనిచేయడం ద్వారానే యువత భవిష్యత్‌లో మంచి స్థానాన్ని సంపాదించగలరు" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేను కలసి ఆశీస్సులు తీసుకోవడం పట్ల ప్రవీణ్ ముదిరాజ్ ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్‌లో ప్రజా సేవలో మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# శంకర్‌పల్లి రేవతి హై స్కూల్ లో తెలంగాణ భాషా దినోత్సవం వేడుకలు




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)శంకర్‌పల్లి మునిసిపల్ పరిధిలోని రేవతి హై స్కూల్ లో తెలంగాణ భాషా దినోత్సవం వేడుకలు మంగళవారం కరస్పాండెంట్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాళోజి నారాయణరావు జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకుంటామని కరస్పాండెంట్ తెలియజేశారు. పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. విద్యార్థులు మాతృ భాష గొప్పతనాన్ని తెలుపుతో చక్కని పాటలతో కార్యక్రమాన్ని ఉత్తేజపరిచారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు వ్యాసరచన, నృత్యం, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించారు. గెలుపొందినవారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహమతులు కరస్పాండెంట్, అకాడమిక్ డైరెక్టర్ పావని, ఇంచార్జి అర్చన, ప్రధానోపాధ్యాయులు విజయశేఖర్ చేతుల మీదుగా ప్రధానం చేశారు. వారు మాట్లాడుతూ తెలుగు భాష తల్లి వంటిదని తెలుగును మరిచినట్లయితే మనతల్లిని మనం మరచినట్లే అని, తెలుగు భాష పైన గనుక పట్టు ఉన్నట్లయితే ఇతర భాషలను నేర్చుకోవడాని సులభంగా ఉంటుందని, ఏ దేశం వెళ్ళిన, ఏ రాష్ట్రం వెళ్ళిన మన వాళ్ళు కలసినపుడు మనం తెలుగులో ప్రేమతో అప్యాయతలతో, అనురాగంతో తెలుగులో మాట్లాడాలని మరోకసారి తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని వివరించారు. దేశభాషలందు తెలుగు లెస్సఅని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బీసీ వర్గాలు ఐక్యం కావలసిన సమయం ఆసన్నమైంది...

## బీసీ నేత ధనుంజయ నాయుడు వ్యాఖ్య..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 9 హైదరాబాద్ మంగళవారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల పత్రిక ప్రకటనలోబీసీల రాజకీయ పార్టీ ఏర్పాటు చేయాలనుకోవడం విఫలయత్నమని గతంలో అనేకమంది రాజకీయ పార్టీలు ఏర్పాటు చేసి చేతులు కాల్చుకున్న విషయాన్ని గమనంలో ఉంచుకోవాలని ఒక రాజకీయ పార్టీని మైంటైన్ చేయడం దుస్సాధ్యమని చరిత్ర చెపుతున్న సత్యమని ముందుగా బీసీ కులాలు ఐక్యం చేయకుండా పొట్టు మీద ఇల్లు అలికినట్టు హడావుడిగా పార్టీ ఏర్పాటు చేస్తే అది నిలబడకపోతే అగ్రవర్ణాల ముందు నవ్వుల పాలు కావాల్సి వస్తుందని ముందు బీసీ కులాల ఐక్య జేఏసీ ఏర్పాటు చేసి బీసీల ఓటు బీసీలకు వేసుకునే విధంగా ముందు బీసీ కులాలను చైతన్యపరిచి ముందుకు సాగాలని ఆయన సూచించారు.ఇప్పుడు బీసీ పార్టీ పెడతామని ప్రకటించిన వారందరూ ఏదో ఒక రాజకీయ పార్టీ అండ చూసుకొని ఎమ్మెల్సీలుగా రాజ్యసభలుగా ఎంపికయ్యారే తప్ప బీసీ కులాల వల్ల ఎవరు కూడా పదవులు పొందలేదని అక్షర సత్యమని, ముందు వారు వివిధ పార్టీల నుంచి పొందిన పదవులకు రాజీనామా చేసి, ఆ తరువాత బీసీలను నమ్ముకుని ప్రజాక్షేత్రంలో గెలుపొందితే వారిని మాత్రమే ప్రజలు నమ్ముతారని ఆ దమ్ము ధైర్యం ఎవరికి ఉందని ఆయన ప్రశ్నించారు.కేవలం ఊక దంపుడు ఉపన్యాసాలు చెప్పడం వారు చప్పట్లు కొడితే పొంగిపోయి రాజకీయ పార్టీ పెడతామని ప్రకటించడం హాస్యాస్పదని, ఇలాంటి చౌకబారు ఆలోచన చేయడం తగదని దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న అనేక జాతీయ పార్టీలే ఇవాళ ఉనికి కోల్పోయే ప్రమాదం ఉంచున ఉన్నారని దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టిన పార్టీ మొదలుకొని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సర్వశక్తులు ఉండిన పార్టీలు కూడా ఉంటాయో ఉండవో అర్థంకాని అయోమయ పరిస్థితి ఇవ్వాల రాష్ట్రంలో దేశంలో నెలకొని ఉన్నదని ఇవన్నీ మర్చిపోయి కొత్తగా బీసీల పార్టీ పెట్టాలనుకోవడం ఆత్మహత్యా సదృశ్యం అని నిజంగా బీసీ ఉద్యమాల పట్ల వారికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ ఉద్యమకారులను ఐక్య పరచాలని ఆయన కోరారు.బీసీలతో పాటు అట్టడుగు వర్గాలైన ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలను కలుపుకొని ఒకఐక్య కార్యాచరణతో ముందుకు సాగి నిర్దిష్ట ప్రణాళికతో ముందుగా మైదోవ వచనం చేసి సాధ్యాసాధ్యాలను పరిశీలన చేసి అత్యంత పకడ్బందీ తో చేయాల్సిన దానిని ఆశామాషిగా తీసుకోవడం విజ్ఞుల లక్షణం కాదని ఆయన హితవు పలికారు.



# గ్రామ సమైక్య సంఘం ద్వారా యూరియాను అందించండి.

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు ముస్తాబాద్ మండలంలోని కొన్ని గ్రామాలకు యూరియా మహిళా సమైక్య సంఘాల ద్వారా గ్రామాలలో అందిస్తున్నందున ఆ గ్రామలతో పాటు ముస్తాబాద్ గ్రామానికి కూడా యూరియా అందించాలని, ఈ గ్రామం పెద్దదైనందున రైతుల కొరకు రెండు లారీల యూరియాను తెప్పించి, గ్రామ రైతులకు అందించాలని మండల మహిళా సమైఖ్య అధికారిని (ఏపిఎం) కల్యాణి ని కోరిన కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు శీలం స్వామి లు మండల వ్యవసాయ అధికారి చెప్తే మేము డీడీలు కట్టి తెప్పిస్తామని సానుకూలంగా మాట్లాడారు. మండల వ్యవసాయ విస్తరణ అధికారి దుర్గరాజు ని కలిసి ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ రైతుల కొరకు రెండు లారీల యూరియాను తెప్పించి రెండు మూడు రోజుల్లో అందించాలని కోరడం జరిగింది. అలాగే యూరియా చల్లే సమయం దాటి దాటిపోతున్నందున పది రోజుల్లోపు సాధ్యమైనంత వరకు యూరియాను తెప్పించి మండల రైతాంగానికి అందించాలని కోరడం జరిగింది. ఆ తర్వాత సప్లై చేసిన రైతుకు ఉపయోగం ఉండదని కోరడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి సానుకూలంగా స్పందిస్తూ మహిళా సమైక్య ఏపీఎం మాట్లాడి త్వరలో వచ్చే యూరియాను ముస్తాబాద్ గ్రామ రైతులకు అందిద్దామని వారు చెప్పడం జరిగింది. అలాగే మండలానికి అవసరమున్నంతవరకు యూరియాను అందించే విధంగానే జిల్లా అధికారులతో మాట్లాడుతున్నామని వ్యవసాయ అధికారి చెప్పడం జరిగింది.

## ఏసీబీ వలలో నార్సింగ్ మున్సిపాలిటీ

# టౌన్ ప్లానింగ్ అధికారి

లంచం కోసం 10 లక్షల డిమాండ్ 4 లక్షల రూపాయలతో రెడ్‌హ్యాండెడ్



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 10 (మన సాక్షి గొంతుక):ప్రభుత్వ శాఖల్లో జీతాలు తీసుకుంటూనే అక్రమార్జనకు పాల్పడుతున్న అధికారులు ఒకరి తర్వాత ఒకరు ఏసీబీ బారిన పడుతున్నారు. తాజాగా గండిపేట మండలంలోని నార్సింగ్ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారిణి మణిహారిక ఏకంగా 10 లక్షల రూపాయలు లంచం డిమాండ్ చేసి, అందులో 4 లక్షలు స్వీకరిస్తుండగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.వివరాల్లోకి వెళితే%ా% మంచిరేవుల గ్రామానికి చెందిన వినోద్ అనే వ్యక్తి తన ప్లాట్ ఎల్ఆర్ఎస్ (లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) క్లియర్ చేయమని మణిహారికను అభ్యర్థించాడు. దానికి బదులుగా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసింది. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను సంప్రదించాడు. ముందస్తు ప్రణాళికలో భాగంగా వినోద్ మంగళవారం 4 లక్షలు మణిహారికకు అందజేయగా, ఏసీబీ డీసీపీ శ్రీధర్ ఆధ్వర్యంలోని బృందం అక్కడికొచ్చి ఆమెను పట్టుకుంది.ప్రస్తుతం మణిహారికను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు, ఆమె కార్యాలయంతో పాటు ఇల్లు, బ్యాంక్ అకౌంట్లలో సోదాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు ఎంత అవినీతి సొమ్ము కూడబెట్టిందన్న దానిపై దర్యాప్తు జరుగుతోంది.


# జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



(మన సాక్షి గొంతుక/మహమ్మదాబాద్, గండీడ్ సెప్టెంబర్ 09)మహబూబ్‌నగర్ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన గండీడ్ మండలం రంగారెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరవనీయులు శ్రీ బాల్ రాజ్ గౌడ్ గారిని ఘనంగా సన్మానించారు.గండీడ్ మండల కేంద్రంలోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా మండల ఎంఈఓ రుద్రారం జనార్ధన్, సల్కర్‌పేట్ కాంప్లెక్స్ జిహెచ్ఎం విజయలక్ష్మి, పి.ఆర్.టి.యు-టి.ఎస్ మండల అధ్యక్షులు ఎ. శ్రీనివాస్ రెడ్డి, టి.ఎస్.యు.టి.ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, పి.ఆర్.టి.యు తెలంగాణ మండల అధ్యక్షులు జి. మహిపాల్ రెడ్డి, టి.జి.యు.ఎస్ మండల అధ్యక్షులు లావుడ్యా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే కొమిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లావుడ్యా సేవియా, బస్సురుగొండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లావుడ్యా కిషన్, సల్కర్‌పేట్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, గండీడ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, చిన్న వార్వాల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి, వెన్నచేడ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజులతో పాటు కాంప్లెక్స్ మీటింగ్‌కు హాజరైన అనేక మంది ఉపాధ్యాయులు పాల్గొని సన్మాన కార్యక్రమాన్ని మరింత ఘనతనిచ్చారు.కార్యక్రమంలో ప్రసంగించిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సహచర ఉపాధ్యాయులు బాల్ రాజ్ గౌడ్ సార్ అందించిన విద్యా సేవలను కొనియాడి, ఆయన జిల్లాకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు.

# పిఏసిఎస్ బ్యాంకును ఆకస్మిక తనిఖీ

## -యూరియా కోసం ఎలాంటి ఆందోళన చెందవద్దు



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:రంగారెడ్డి జిల్లా యాచారం ప్రాథమిక సహకార సంఘం బ్యాంకును మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి, డి ఉష ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతు వేదిక లో రైతులతో మాట్లాడుతూ యూరియా కోసం ఎలాంటి ఆందోళన పడవద్దని, అందరికీ యూరియా అందుతుందని, 3,4 రోజుల వ్యవధిలో యాచారం మండలం కు యూరియా ఎరువులు వస్తున్నాయని, అన్నారు. పిఏసిఎస్ భవనముల ఎరువులు తగినంత అందుబాటులో ఉన్నాయని,ఎరువులో కూడా యూరియా లో ఉన్న నత్రజని ఉంటుందని, కాంప్లెక్స్ ఎరువులు కూడా అన్ని పంటలలో వాడవచ్చని తెలిపారు.రైతులందరూ వ్యవసాయ పొలంలో వేసిన పంటలను వ్యవసాయ విస్తరణ అధికారితో నమోదు చేసుకోవాలని సూచించారు. యూరియా మీద అవగాహన కోసం రైతులకు తెలియచేయునది, %శ్రీఅనబఅం% నానో యూరియాతో గుళికల యూరియాకు చెక్ అన్ని పంటలకు వాడచ్చు.అర లీటరు నానో యూరియా,బస్తా యూరియాతో సమానం.పంటల దిగుబడిలో 8 శాతం అధికంగా వచ్చే అవకాశం ఉందని అన్నారు. లిక్విడ్ రూపంలో ఉండే నానో యూరియాలోనూ యూరియాతో సమానమైన నత్రజని ఉంటుంది. పైగా దీని రవాణా, నిల్వ, వినియోగం కూడా సులభంగా ఉండడమే కాకుండా రైతులకు ఆర్థిక భారాన్ని కూడా తగ్గిస్తుంది. లీటరు నీటిలో 4 ఎంఎల్ నానో యూరియాను కలిపి స్ప్రే చేయాలి. డ్రోన్ ద్వారా వినియోగిస్తే 10 లీటర్ల సామర్థ్యం ఉంటే 250 ఎంఎల్, 20 లీటర్ల సామర్థ్యం ఉంటే 500 ఎంఎల్ సరిపోతుంది. పంట వేసిన తర్వాత పిలకలు వచ్చే దశ నుంచి నానో యూరియా స్ప్రే చేయాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. యూరియా బస్తా రేటు 266.50 రూపాయలు. అర లీటర్ నానో యూరియా,225 రూపాయలకు లభిస్తుంది. ఎకరం పంటకు సరిపోతుంది. ఐదేండ్ల కింద 94 రకాల పంటలపై 11 వేల ఫీల్డ్ ట్రయల్స్ ద్వారా నానో యూరియాను పరీక్షించారు.దీని వాడడం వల్ల సాధారణ యూరియాతో పోలిస్తే 8 శాతం ఎక్కువ దిగుబడి వచ్చినట్టు తేలింది. తెలంగాణ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం, ఐకార్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ స్టడీల్లోనూ ఇవే ఫలితాలు వచ్చాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం కూడా నానో యూరియాను 1985లో ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్‌లో చేర్చింది.ఇక నానో యూరియా వాడడం ద్వారా యూరియా వినియోగాన్ని 25- నుంచి 40 శాతం తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు.కాలుష్యాన్ని తగ్గించి దిగుబడిని పెంచుతుంది.45 కిలోల యూరియా బస్తాకు 500 ఎంఎల్ నానో యూరియా సమానం. పంటల మీద యూరియా చల్లితే సగం నత్రజని మాత్రమే మొక్కలకు చేరుతుంది. మిగిలిన యూరియా నేల, నీటిలో కలిసి కాలుష్యాన్ని పెంచుతుంది. అదే నానో యూరియాను స్ప్రే చేయడం ద్వారా నత్రజని నేరుగా మొక్కలకు చేరుతుంది. ఇది కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా 8 శాతం వరకు దిగుబడి పెంచుతుందని అధ్యయనాలు చెప్తున్నాయి. అన్ని రకాల పంటలకు నానో యూరియా వాడుకోవచ్చును.మంచి దిగుబడి వస్తుంది.నానో యూరియా వాడకంతో వరి, మొక్కజొన్న, ప్రత్తి, జొన్న , కంది, పండ్ల, కూరగాయల పంటల్లో మంచి దిగుబడి వస్తుందని తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం పొందుతున్నారని, నానో యూరియాను మొక్కలు బాగా గ్రహించడంతో ఫలితాలు వెంటనే కనిపిస్తున్నాయి.అందరూ రైతులు లిక్విడ్ నానో యూరియా, నానో డిఏపి లను వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రవినాథ్, రైతులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా



(మన సాక్షి గొంతుక ప్రతినిధి మహమ్మదాబాద్/సెప్టెంబర్ 09 )మహబూబ్‌నగర్ జిల్లా, మహమ్మదాబాద్ మండలంలోని నంచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు కేంద్ర ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను గౌరవప్రదంగా సన్మానించారు. గ్రామ మాజీ సర్పంచ్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.ఎం. నారాయణ ఉపాధ్యాయులకు శాలువాలు, తమలపాకు,వక్క, అరటిపండ్లతో సత్కరించి, వారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ, "తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే, ఉపాధ్యాయులు జ్ఞానాన్ని అందిస్తారు. గురువు కేవలం పాఠాలు బోధించే వ్యక్తి మాత్రమే కాదు, జీవితంలో విలువలు, నీతిని నేర్పే మార్గదర్శి. ఉపాధ్యాయుల స్ఫూర్తి మరియు మార్గదర్శనంతోనే అనేకమంది విద్యార్థులు జీవితంలో విజయవంతులవుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. సురేందర్ రెడ్డి, కేంద్ర ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుకాదేవి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అంబిక, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఈసా బస్రావి, వక్త జే. వీరేందర్ జి, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు మరియు వారి మార్గదర్శనంలో నేర్చుకున్న విలువలను గుర్తు చేసుకున్నారు.ఉపాధ్యాయులను సన్మానించినందుకు గ్రామ మాజీ సర్పంచ్ కె.ఎం. నారాయణకు తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం గురుశిష్య సంబంధానికి, ఉపాధ్యాయుల సేవలకు గౌరవ సూచకంగా నిలిచింది.






## లయన్స్ క్లబ్ మల్టిపుల్ అవార్డు పొందిన చిదిరాల.నవీన్ కుమార్...

మన సాక్షి గొంతుక /తొర్రూర్ సెప్టెంబర్ 9.హైదరాబాద్ కొంపల్లిలో మంగళవారం జరిగిన మల్టిపుల్ అవార్డ్స్ కార్యక్రమంలో 2024 - 2025 లయన్స్ బ్యాంకింగ్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ లయన్స్ క్లబ్ తరఫున సేవలు చేసినందుకు గాను ప్రధాన లయన్స్ క్లబ్ తరఫున మల్టిపుల్ అవార్డు కు ఎంపికైనారు, ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి తమ్మి రమేష్ కోశాధికారి భోవనగిరి శంకర్ లు అదేవిధంగా కమిటీ సభ్యులు చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి మల్టిపుల్ అవార్డు కు ఎంపిక చేసి అవార్డు స్వీకరించి నందు గాను అందరికీ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.



## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన పోచారం కాంగ్రెస్ పార్టీ నాయకులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించిన పోచారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. తదనంతరం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి చిన్న మాట్లాడుతూ పోచారం గ్రామంలో ఉన్న ప్రాథమిక, సమస్యలు, గ్రామ అభివృద్ధి కోసం గురించి చర్చించారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పోచారం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని, అన్ని విధాలుగా అండగా ఉంటానని, హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పోచారం గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి చిన్న, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుమ్మటి శ్రీశైలం యాదవ్, ( రామారావు) తాళ్లపల్లి వెంకటేష్, చింతాకుల శివ గౌడ్, దాయి మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ నాయకుల పరామర్శ

## పోచన్నపేట గ్రామ శాఖ అధ్యక్షునికి మాతృ వియోగం



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అక్కిరెడ్డి శ్రీధర్ మాతృమూర్తి మృతి చెందగా వారి పార్థివ దేహానికి బచ్చన్నపేట మండల కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరచి మనోధైర్యాన్ని నింపారు. ఈ సమాచారాన్ని జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డికి తెలియజేయడం జరిగిందని, వారు రెండు మూడు రోజులలో పరామర్శించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ ,నల్లగోని బాలకిషన్, జంగిటివిద్యనాథ్, గుర్రపు బాలరాజు, చెరుకూరి శీను, బచ్చన్నపేట టౌన్ అధ్యక్షులు మహాత్మ చారి, నల్ల మహేందర్, దసరాపు నరేష్, బొట్టు గణేష్, బాబు ,నర్సిరెడ్డి, శివరాములు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయని అవార్డు అందుకున్న ఉపాధ్యాయురాలు డి, పుష్పలత



మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాల జిల్లా, కాసిపేట

మంచిర్యాల జిల్లాలోని కాసిపేట మండలంలో గల ముత్యంపల్లి పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలిగ పనిచేస్తున్న డి.పుష్పలత ఈ సంవత్సరము గురుపూజోత్సవ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డును మంచిర్యాల జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కాసిపేట మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముక్తవరపు వెంకటేశ్వర స్వామి పుష్పలతని అభినందించారు కష్టపడి పని చేసే ఉపాధ్యాయులను విద్యాశాఖ గుర్తించి అవార్డు ఇవ్వడం అన్నది మంచి సంస్కృతి అని, ఉపాధ్యాయుల కృషిని గుర్తిస్తే మరింత ఉత్సాహంతో పని చేస్తారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాసిపేట కాంప్లెక్స్ హెచ్ఎం సాంబ మూర్తి ,పాఠశాల ఉపాధ్యాయులు బండ శాంకరి గోపాల్ రావు,జ్యోతి, మాధవి లత, తిరుపతి మరియు చంద్రశేఖర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

# ఎస్టీ హెూదా పరిరక్షణకై లంబాడీల భారీ ధర్నా !

## లంబాడీల ఎస్టీ హెూదా ను కాపాడవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే.

## రాష్ట్ర వ్యాప్తంగా లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీలకు పిలుపు ఇచ్చిన ఎల్ – జేఏసీ





ప్రజా గొంతుక హనుమకొండ జిల్లా సెప్టెంబర్ 9 న్యూస్ లంబాడీ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎల్.జేఏసి) పిలుపుమేరకు ఈరోజు హనుమకొండ లోని ఏకశిలా పార్కు సమీపంలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, అమరుడు టాను నాయక్ విగ్రహం వద్ద లంబాడీల ఎస్టీ రిజర్వేషన్లను కాపాడాలంటూ లంబాడీలపై నిరాధార ఆరోపణలు చేస్తున్న కోయ గోండు కు చెందిన రాజకీయ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో లంబాడీల భారీ నిరసన ధర్నా కార్యక్రమం జరిగింది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న లంబాడి గిరిజన విద్యార్థులు యువకులు, ఉద్యోగులు మహిళలు ఇతర కార్యకర్తలు పెద్ద ఎత్తున హనుమకొండకు చేరుకొని ఈ ర్యాలీలో పాల్గొన్నారు. స్వార్థపర కోయ గోండుకు చెందిన కొద్దిమంది రాజకీయ నాయకుల వైఖరిని తీవ్రంగా నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అదేవిధంగా నాడు తెలంగాణలోని లంబాడీలను రాజ్యాంగబద్ధంగా ఎస్టిలో చేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు కూడా రాష్ట్రంలో అధికారంలో ఉందని లంబాడీల ఎస్టీ రిజర్వేషన్ లను కాపాడవలసిన బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వానిదేననీ ధర్నాలో పాల్గొన్న నాయకులు స్పష్టం చేశారు. లంబాడీలను నిర్లక్ష్యం చేసిన, సుప్రీంకోర్టులో లంబాడీల పక్షాన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పోరాడకపోయిన రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలోనూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలోను లంబాడీల వ్యతిరేకమైన పార్టీలను బొంద పెడతామని వక్తలు హెచ్చరించారు. వెంటనే కాంగ్రెస్ పార్టీతో పాటు బిజెపి కమ్యూనిస్టు పార్టీలు తమ వైఖరిని స్పష్టం చేయాలని అందుకు ఆయా పార్టీలో ఉన్న లంబాడి రాజకీయ నాయకులు బాధ్యత తీసుకోవాలని లేనియెడల ఆయా పార్టీల నుండి లంబాడీలు బయటికి వచ్చి ఉద్యమంలో పాల్గొనాలని వక్తులు పిలుపునిచ్చారు. లంబాడీల ఎస్టీ హెూదా పరిరక్షణకై 32 జిల్లాలలో లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీలు, సభలను నిర్వహించి నిరసనను తెలుపాలని అందుకు వారం రోజుల్లో కార్యాచరణను రూపొందిస్తామని స్పష్టం చేశారు. లంబాడీల శాంతి ర్యాలీకి జిల్లా యంత్రాంగం పోలీసులు అనుమతి ఇవ్వకపోవడాన్ని తీవ్రంగా నిరసించారు. ఈ ధర్నా ను ఉద్దేశించి లంబాడీ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎల్ – జేఏసీ) కన్వీనర్ జైసింగ్ రాథోడ్, కన్వీనర్ జాటోత్ కిషన్ నాయక్, సమన్వయకర్త వి.ఎన్ నాయక్, ఎల్ఆర్పి జాక్ నేత రాజు నాయక్, అముగోత్ వినోద్, ఎల్ జాక్, లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు వాంకుడోత్ వీరన్న నాయక్, పోరిక గోవింద నాయక్, వీరమ్మ గోపి సింగ్ నాయక్, కార్పొరేటర్ లావుడియా రవి నాయక్, బానోత్ వసంత్ నాయక్, బానోత్ వెంకన్న నాయక్, డాక్టర్ ఉదయ్ సింగ్ నాయక్, బానోత్ మంగీలా నాయక్, సమ్మయ్య రాథోడ్, లకావత్ కరుణాకర్ నాయక్, పాడియా గాంగు నాయక్, బానోత్ బిక్షపతి నాయక్, లావుడియా రాజు నాయక్, మూడు రమేష్ నాయక్, అజ్మీర వెంకట్ నాయక్, నునావత్ జవహర్ లాల్, భీమా నాయక్, బానోత్ భాస్కర్ నాయక్, భూక్య శ్రావణ్ నాయక్, ధరావత్ రామచంద్రనాయక్, రామెల్ నాయక్, నరేందర్ పవార్, ధరంసోత్ అనసూయ, బానోత్ నెహ్రూచంద్ నాయక్ ,సంతోష్ నాయక్, సిద్దు నాయక్, తిరుపతి నాయక్, సునీల్, గులాబ్ సింగ్, నరేందర్, రవినాథ్ , గోవర్ధన్ నాయక్, రవీందర్, బాలు నాయక్ తేజా నాయక్ , మరియు 5 వేల మంది లంబాడీలు పాల్గొన్నారు.

# బీరప్ప గుడి వద్దకు సీసీరోడ్డు ప్రారంభం

**–బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమమే ప్రజాప్రభుత్వ లక్ష్యం**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి**

**మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి**



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామానికి చెందిన కురుమ కులస్థుల కులదైవం బీరప్ప స్వామి గుడి వద్దకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో రూ.10 లక్షల నిధులతో మంజూరైన సిసి రోడ్డు పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని, ఆరుట్ల గ్రామ కురుమ కులస్తులు ఎమ్మెల్యేని కలిసి సిసి రోడ్డు కావాలని అడగగానే ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపి 10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారని అన్నారు. బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, ఆరుట్ల మాజీ సర్పంచ్ లు అనంగల్ల యాదయ్య, సుంకరి పాండరీనాథ్ ,మాజీ ఎంపీటీసీ లు కావలి శ్రీనివాస్, లాలగారి శ్రీకాంత్, విఆర్ వన్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నరసింహగౌడ్, మార బౌరమ్మ ,లక్ష్మణ్ ,కంబాలపల్లి బుగ్గరాములు, బుట్టికృష్ణ ,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు రావుల భాషయ్య దాసరమోని రమేష్ ,నాయకులు కావలి బుగ్గరాములు ,గుడిమల్ల చంద్రయ్య, మారగోని మాసయ్య గౌడ్ మార సురేష్ అంతటి రాజు గౌడ్, తలారి కృష్ణ ,చిందం శ్రీశైలం, బుడిగల పరమేష్ ,ఆర్ల శ్రీకాంత్, పాండాల శ్రీనివాస్, కురుమ సంఘం పెద్దలు మారబీరప్ప, అరిగె కిష్టయ్య, రావుల యాదయ్య ,చిందం ఐలయ్య, ఆర్ల బీరుమల్లేష్ చిందం రఘుపతి, రావుల బీరయ్య, చిందం జంగయ్య, రావుల సాయి, ఆర్ల శివ తదితరులుపాల్గొన్నారు.

# కేసీఆర్ పేరు చెరగనీయడానికే ప్రాజెక్టు నిలిపివేత



షాద్ నగర్. మన సాక్షి గొంతుకజడ్చెర్ల మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి క్రీస్తుశకం శ్వేత ప్రథమ వర్ధంతి సందర్భంగా విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు నివాళులు అర్పించారు. అనంతరం లక్ష్మారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ, "కేసీఆర్ హయాంలో పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం 90 శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన 10 శాతం పనులకు కూడా భూసేకరణ పూర్తయ్యింది. ఆ పనులు పూర్తి చేస్తే కేసీఆర్ పేరు శాశ్వతంగా నిలుస్తుందని తెలుసుకున్న రేవంత్ రెడ్డి, ప్రాజెక్టును నిలిపివేశాడు. ప్రజల గుండెల్లో కేసీఆర్ జ్ఞాపకాన్ని చెరపాలనే కుట్రతో ఇది చేశాడు" అని తీవ్రంగా విమర్శించారు.కేటీఆర్ వ్యాఖ్యానించారు.పాలమూరు రైతుల కలల ప్రాజెక్టును అడ్డుకోవడం రాష్ట్ర ప్రజలతో ద్రోహం చేసినట్టే. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక ఒక రూపాయి కూడా ఈ ప్రాజెక్టుకు కేటాయించలేదని బహిర్గతమైంది" అని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, ఎమ్మెల్యే విజయుడు, మాజీ ఎమ్మెల్యే మరి జనార్దన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, రావుల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పిసిసి అధ్యక్షులను మర్యాదపూర్వకంగా కలిసిన కొత్త కురుమ శివకుమార్ మంగమ్మ

మన సాక్షి గొంతుక ప్రతినిధి తుర్కయంజాల్: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పదవీ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం నార్సింగ్ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త కురుమ శివకుమార్ మాట్లాడుతూ పిసిసి అధ్యక్ష పదవి బాధ్యతలు చేపట్టిన నుండి ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి పనిచేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కార్యకర్తలకు నాయకులకు, సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# అందరు దైవ భక్తి కలిగి ఉండాలి....

ఖిల్లా ఘనపూర్ మండల్ సెప్టెంబర్ 09మన సాక్షి గొంతు క ): వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రం లో బజారు ఆంజనేయ స్వామి దేవాలయం లో హనుమాన్ చాలీసా పారాయణం 51 వ వారం గ్రామ పెద్దలు యువకులు పిల్లలు కలిసి ఘనంగా జరుపు కున్నారు...

# పొలాల్లో ప్రాణహాని కలిగిస్తున్న తక్కువ ఎత్తులో ఉన్న కరెంట్ తీగలు



శంషాబాద్, సెప్టెంబర్ 09(మన సాక్షి గొంతుక)హమీదుల్లా నగర్ గ్రామానికి చెందిన రైతు వేంగళ్ళ రాజేష్, తన పొలంలో తక్కువ ఎత్తులో లాగబడ్డ కరెంట్ తీగలు ప్రమాదకరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాశెట్టి సూడ చౌరస్తా వద్ద ఉన్న తన పొలం మీదుగా విద్యుత్ తీగలు చాలా దగ్గరగా ఉండటంతో చేతికి తగిలే ప్రమాదం ఉందని తెలిపారు.రైతు తెలిపిన వివరాల ప్రకారం, తీగలు సరైన ఎత్తులో లేకపోవడంతో వ్యవసాయ పనులు చేసేటపుడు ప్రాణహాని ప్రమాదం నెలకొంటోంది. అంతేకాక తీగలు దూరం దూరంగా లాగబడటం వలన మరింత ప్రమాదకర పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు.రైతు రాజేష్ ఎలక్ట్రికల్ ఆఫీసర్‌కి వినతిపత్రం సమర్పించి, కొత్త స్తంభాలు ఏర్పాటు చేసి తీగలను ఎత్తుగా లాగించాలని విజ్ఞప్తి చేశారు. "మా పొలంలో భయపడకుండా వ్యవసాయం చేసుకునే పరిస్థితి రావాలి. వెంటనే చర్యలు తీసుకోవాలి" అని ఆయన కోరారు.

# ఘనంగా కాలోజీ నారాయణ 111వ జయంతి





మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ బోనకల్ మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ జోనాతాన్ బాబు అధ్యక్షతన ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకుని కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలతో సత్కరించడం జరిగింది.ప్రజా కాంక్షలలను ఎలిగేత్తి చాటిన అస్సలైన ఉద్యమ కారుడు ప్రజా వైతాళికుడు కాలజీ నారాయణరావు అని కొనియాడారు.కాలోజీ నారాయణరావు జయంతిని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా నిర్వహించుకోవడం అనేది జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఎ.రాజేంద్ర కుమార్,పి.లక్ష్మీకాంతం, యు.రామ కృష్ణ ,యం.రమేష్ , యస్.రాజేంద్ర,జీ.ప్రియ కుమార్ రెడ్డి,ఏ యూఎం కృష్ణ ,లైబ్రరీ యస్ ఎ.మోహన్,యు డి సీ మదర్, జస్వంత్,బుజ్జమ్మ,అరుణ,యశోద మరియు విద్యార్థులు పాల్గొన్నారు




## ఘనంగా తెలంగాణా భాషా దినోత్సవ వేడుకలు

మన సాక్షి గొంతుక న్యూస్/మోటకొండూర్ రూరల్:జడ్పీ ఉన్నత పాఠశాల మాటూర్ నందు సెప్టెంబర్ 9న కాళోజీ జయంతి సందర్భంగా ఏటా జరుపుకునే తెలంగాణా భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు లోకేష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణా మాండలిక భాష నిరాదరణకు గురవుతున్న నిజాంకాలంలో తెలంగాణా భాషాభివృద్ధికి ఎంతో పాటుపడిన ఉద్యమకవి కాళోజీ అని "బడి పలుకుల భాష కాదు పలుకుబడుల భాష"కావాలని నినదించి సమాజ గొడవను తన గొడవ గా భావించి "నా గొడవ" ద్వారా తన కవితా గళాన్ని వినిపించి ఎందరినో చైతన్యపరచిన స్ఫూర్తి దాయకుడు కాళోజీ అని తెలిపారు. ఈ సందర్భంగా మోటకొండూర్ మండలం ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కాబడిన తెలుగు ఉపాధ్యాయిని నీల శ్రీదేవి కి ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు లోకేష్ కుమార్,పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆర్.శ్రీదేవి,వెంకటేశ్వర్ రెడ్డి, ఇల్లెందుల నరేందర్,గోవర్ధన్ మరియు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## ఇందిరమ్మ రెండవ విడత ఇళ్లను నిజమైన లబ్ధిదారులకు మంజూరు చేయాలి



మన సాక్షి గొంతుక తిరుమలయపాలెంతిరుమలాయపాలెం మండలం ఎంపీడీవో గారికి ఇందిరమ్మ రెండో విడత నిజమైన లబ్ధిదారులకు మంజూరు చేయాలని వినతిపత్రం ఇస్తున్న సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల నాయకులు ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనేక వాగ్దానాలు ఇచ్చింది అందులో ఇందిరమ్మ ఇండ్లను మొదటి విడత కాంగ్రెస్ పార్టీ వాళ్లకే ఇచ్చారని నిజమైన పేదలకు న్యాయం జరగలేదని వారు అన్నారు కనీసం రెండవ విడత అయిన నిజమైన లబ్ధిదారులకు ఇండ్లు ఇవ్వాలని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శుల ద్వారా లబ్ధిదారులను గుర్తించాలని వారు అన్నారుఇందిరమ్మ కమిటీ పేరుతో లబ్ధిదారులకు న్యాయం జరగటంలేదని తక్షణమే ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని గతంలో వినతిపత్రం ఇచ్చాము రెండోవ విడత ఇండ్ల మంజూరు విషయంలో లోపాలను గుర్తించి నిజమైన లబ్ధిదారులకు ఇండ్లు ఇవ్వకపోతే దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు ఉన్నారు గతంలో ఇందిరమ్మ కమిటీలు ఉన్నవారికి మరియు ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్నవారికి అదేవిధంగా గ్రామాలలో భూస్వాములుగా ఉన్నవారికి వారి కుటుంబాలకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని రెండో విడతలు నిజమైన లబ్ధిదారులకు కచ్చితంగా ఇల్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు గ్రామాలలో ఇతర పార్టీల వారిని కాంగ్రెస్ పార్టీ వారు బెదిరిస్తున్నారని మా పార్టీ వారితో మంచిగా ఉండాలని కాంగ్రెస్ పార్టీలో చేరితేనే ఇండ్లు ఇస్తామని గ్రామాలలో బెదిరింపులు ఆపాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి, పోలే పొంగు నాగయ్య మండల నాయకులు ఎస్కే షబ్బీర్, దారుమళ్ళ శంకర్,%ంఎ% మీరా, గొర్రెపాటి కృష్ణమోహన్, మల్సూరు తదితరులు పాల్గొన్నారు




## బీజేవైఎం ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం....

ఖిల్లా ఘనపూర్ మండల్ సెప్టెంబర్ 9మనసాక్షి గొంతుక :) ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశం యువ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిరిసాల సాయినాథ్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్నటువంటి స్థానిక సమస్యలు ఇప్పటి వరకు పరిష్కారానికి నోచుకోవడం లేదు అని తెలిపారు డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు గత పాలకులు, ప్రస్తుత ఉన్న ప్రభుత్వం హామీల వరకు పరిమితం అయ్యారు అని పేర్కొన్నారుఅదే విధంగా డంపింగ్ యార్డ్ దగ్గర తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా చేసే విధంగా ఉండాలి అని కోరారుడంపింగ్ యార్డ్ ప్రధాన రహదారికి ఉండటం వలన బాటసారులు ఇబ్బందులకు గురవుతున్నారు వెంటనే డంపింగ్ యార్డు ను అక్కడి నుండి తొలగించి,వేరే దగ్గర ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారుఅదే విధంగా మినీ స్టేడియం ఏర్పాటు ఎందుకు చేస్తలేరు అని ప్రశ్నించారుచాలా మంది క్రీడాకారులు ఇబ్బందులకు గురవుతున్నారు అని తెలిపారుఈ సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని లేదంటే బీజేపీ పార్టీ సమస్యల పరిష్కారం చేసే వరకు ప్రజల తరుపున కోట్లాడుతుంది అని తెలిపారుఈ సమావేశం లో యువ మోర్చా మండల అధ్యక్షులు కొరిగేలా గోపి ముదిరాజ్,యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి సిరిసాల సాయినాథ్,బీజేపీ దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్, చక్రవర్తి, గోనెల రామ్,శివ కృష్ణ, బెస్త రాజు కార్యకర్తలు పాల్గొన్నారు



## లిటిల్ స్టార్ హై స్కూల్ లో తెలుగు భాష దినోత్సవ వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)
శంకర్‌పల్లి లిటిల్ స్టార్ హై స్కూల్ లో తెలుగు భాష దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా పాఠశాలలో ఆయన చిత్రపటానికి యాజమాన్యం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం డైరెక్టర్ సంజీత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ బిడ్డ తెలుగు భాషాభిమాని అయిన కాలోజీని స్మరించుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ భాష దినోత్సవంగా ప్రకటించిందని గుర్తు చేశారు. కాళోజి తన రచన ద్వారా తెలంగాణ భాష సౌందర్యాన్ని తెలంగాణ ప్రజల ఆవేదనను ప్రపంచానికి చాటి చెప్పారని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చైత్రిక రెడ్డిని ఘనంగా సన్మానించిన సఫైర్ అపార్ట్మెంట్ అధ్యక్షుడు మాణిక్ రెడ్డి




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)
శంకర్‌పల్లి మండల పరిధి మోకిల గ్రామంలో సఫైర్ అపార్ట్మెంట్ లో జరిగిన నవరాత్రి వినాయక పూజలో భాగంగా మొదటి లడ్డు ప్రదాత చైత్రిక రెడ్డిని మంగళవారం సఫైర్ అపార్ట్మెంట్ అధ్యక్షుడు శు భాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ ఇలాంటి సనాతన ధర్మం యొక్క పండుగలను సవినియంగా జరుపుకుంటూ మన యొక్క హిందూ ధర్మాన్ని కాపాడుతూ ఇలాంటి అనేక పూజలు చేస్తూ, అందరి దేవుళ్ళ యొక్క ఆశీర్వాదం తీసుకోవాలని సూచించారు. అదే విధంగా ఆ యొక్క విఘ్నేశ్వరుడి యొక్క ఆశీర్వాదం సఫైర్ అపార్ట్మెంట్ లో నివసిస్తున్న ప్రతి ఒక్కరి పైన ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోవింద్, మహిపాల్ రెడ్డి, సురేష్, గోపాల్ రెడ్డి, రాములు, చంద్రశేఖర్ రెడ్డి, మధురెడ్డి, సుధాకర్, మౌనికరెడ్డి పాల్గొన్నారు.




## ఆపదలో ఉన్న పేసెంట్ల కు రక్తదానం చేసి ప్రాణాలు నిలబెడుతున్న కటుకు వినయ్ కుమార్ మిత్ర బృందం

మన //సాక్షి// గొంతుక //గోదావరిఖని//రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటోవ డివిజన్ ఇందిరమ్మ కాలనీ నాగులమ్మ గుడి లైన్లో నివాసం ఉండే పోల రమేష్ గత వారం రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మూడు రోజుల క్రితం గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో చికిత్స పొందుతుండగా రమేష్ కు బ్లడ్ తక్కువగా ఉందని డాక్టర్లు సూచించగా గత మూడు రోజుల నుండి రోజుకు ఒక యూనిట్ బ్లడ్ ఎక్కియడం జరుగుతుందని ఈరోజుతో మూడు యూనిట్ల బ్లేడ్ దాతల సహాయంతో అందించినట్లు పోల రమేష్ కుటుంబ సభ్యులు తెలిపారు పేషెంట్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ డాక్టర్ల సూచన మేరకు బ్లడ్ కావాలని చెప్పగానే మేము మా డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ అన్నకు ఫోన్ చేసి తెలుపగానే మల్లేష్ మరియు కటుకు వినయ్ కుమార్ మిత్ర బృందం ద్వారా మాకు రక్తదానం చేశారని ఇప్పటికి మూడు బాటిల్స్ రక్తం ఎక్కియడం జరిగిందని మాఆపద సమయంలో మమ్మల్ని వారి కుటుంబ సభ్యులుగా భావించి మాకు రక్తదానం చేసి మా ప్రాణాలు నిలబెట్టిన కటుకు వినయ్, మిత్రబృందం గంద్ర అశోక్,జుల సతీష్, శ్రావణ్ ఈ దాతల సహాయం వెలకట్టలేనిదని మా జీవితం ఉన్నంతవరకు
ఈ దాతల సహాయం మర్చిపోమని పోల రమేష్



## ప్రజాకవి కాళోజీ జయంతి కవి సమ్మేళనం రాజేంద్రప్రసాద్ కు సన్మానం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ,తెలంగాణ సాహిత్య అకాడమీ సంయుక్తంగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి సభలో జనగామకు చెందిన మసురం రాజేంద్రప్రసాద్ కవితా గానం చేసి డాక్టర్ ఎన్ బాలా చారి కార్యదర్శి తెలంగాణ సాహిత్య అకాడమీ డాక్టర్ నందిని సిద్ధారెడ్డి పూర్వ అధ్యక్షులు తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రముఖ కవి రామకృష్ణ చంద్రమౌళి చేతుల మీదుగా ఘనంగా సన్మానం పొందారు.



## ఘనంగా జరుపుకున్న డా: రాజునాయక్ జన్మదిన వేడుకలు

### -నందీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజల

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని నందివనపర్తి మాజీ సర్పంచ్ డా: రాజునాయక్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొండాపురం శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి యంజాల చంద్రకాంత్ ఆధ్వర్యంలో నందీశ్వర ఆలయంలో అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాచారం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు డాక్టర్లు, డా:శాంత కుమారి, డా:ఉమారాణి, డా:శివ కుమార్ చేతుల మీదుగా పండ్ల పంపిణీ చేశారు. అనంతరం రాజునాయక్ పుట్టినరోజు సందర్బంగా ఆసుపత్రి సిబ్బంది, రోగులు రాజునాయక్ జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పెండింగ్ ఫీ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ లో ఉన్న 8500వేల కోట్ల ఫీ రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ గుంటుపల్లి అన్నారు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జనగామ జిల్లా ఆధ్వర్యంలో ఫీ బకాయిలు విడుదల చేయాలని మంగళవారం ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకోకుండా విద్యార్థి వ్యతిరేక విధానాలతో ముందుకు పోతుంది.విద్య రంగ సమస్యలను పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోనగర కార్యదర్శి సాయి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేందర్,వంశీ, సాయి చరణ్,రాహుల్,దుర్గ ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో మధిర నియోజకవర్గం..



మన సాక్షి గొంతుక న్యూస్ మధిర ప్రతినిధి మంద అశోక్మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం వివిధ గ్రామాలైన బనిగండ్లపాడు గ్రామంలో రూ.175 లక్షలు, బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో రూ 40 లక్షల నిధులతో పలు సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని,అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.మధిర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు నడిపిస్తూ కోట్ల రూపాయల నిధులు మధిర నియోజకవర్గానికి కేటాయించి అభివృద్ధికి బాటలు వేస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకి ప్రజలు జననీరాజనాలు పడుతున్నారు.



# 108 సేవలు భేష్:

మన సాక్షి గొంతుక న్యూస్బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలంలో 108 సేవలు ప్రజలకు విజయవంతంగా అందుతున్నాయి. ఆలింపురం గ్రామ శివారులో లారీ అశోక్ లేలాండ్ ట్రాలీ ఢీకొనడంతో ముగ్గురికి గాయాలైన వారిని సకాలంలో జనగామ దవాఖానకు తరలించి వారి ప్రాణాలను కాపాడారు. కాల్ చేసిన నిమిషాల వ్యవధిలో ని ఘటనా స్థలానికి చేరుకొని బాధితులను రక్షిస్తున్నారు. 108 సేవలు మండలంలో సంవత్సరం నుంచి అందుబాటులోకి వచ్చాయి. నిమిషాల వ్యవధిలో స్పందిస్తున్న 108 సేవలు అమోఘమని ప్రజలు అనుకుంటున్నారు.

# కాళోజి రావు కు ఘన నివాళులు




సెప్టెంబర్ 9 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో కాళోజి నారాయణ రావు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, అలాగే కాళోజి 111వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజా కవి కాళోజీ నారాయణరావు కలంతో తెలంగాణ కోసం ఏ విధంగా పోరాటం చేశారో, అలాగే కాళోజీ రచించిన,నా గొడవ,పుస్తకం లోని ఆయన జీవిత విశేషాలను పలువురు కొనియాడారు,మండల ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, ఎమ్మార్వో లావణ్య,సూపర్డెంట్ లోకేశ్వర్ రెడ్డి,ఏపీవో రమేష్,శేఖర్,ప్రదీప్,రమేష్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు,

# ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ




సెప్టెంబర్ 9 మన సాక్షి గొంతుక ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఫోటో ఎక్స్పో పోస్టర్ని పోస్టర్ ఆవిష్కరణ చేసిన ఆత్మకూర్ మండల ఫోటోగ్రాఫర్లు,ఈనెల19, 20,21 తేదీలలో జరగబోయే ఫోటో ఎక్స్పో కి సంబంధించిన పోస్టర్ ను ఆత్మకూరు మండల కేంద్రంలో ఆవిష్కరించడం జరిగింది,కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భోగ చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి చిల్లా హరిరెడ్డి,కోశాధికారి తునికి దశరథ,మండల అధ్యక్షులు యాస సుభాష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఎలగందుల మహేష్,గజరాజు కాశీనాథ్,ఉగ్గే నరేష్,వంగరి మహబుషి,రంగ పరశురాములు,చిత్తార్ల అనిల్, వేముల నవీన్,చెరుకు శివాజీ, కోలా అఖిల్,కట్టెకోల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు,

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

సెప్టెంబర్ 9 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండలం లింగరాజు పల్లి గ్రామంలో ఇటీవల భూషి లక్ష్మమ్మ మృతి చెందారు,వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ



అధ్యక్షులు ఎర్ర సోమిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి, కెహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారం తో వారి కుటుంబానికి,5000/-రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మెట్టు జితేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు కావటి స్వామి యాదవ్,ఎర్ర లింగారెడ్డి,యాదవ్ సంఘం అధ్యక్షులు దుర్గం యాదమల్లు,ఎడ్ల యాదిరెడ్డి, ఎడ్ల మల్లెపువ్వు రెడ్డి, ఇంజమూరి బిక్షపతి,మల్లెపల్లి శంకర్,ఎడ్లకాడి కాశి,దుర్గం ఐలుమల్లు,ఎడ్ల కృష్ణారెడ్డి, బోయిని ఉపేందర్,భూషి మహేష్,భూషి శివ తదితరులు పాల్గొన్నారు,

# ఐటిఐ కళాశాల నిర్మాణ పనులను వెంటనే

## ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తహసిల్దార్ వినతి




తిరుమలాయపాలెం సెప్టెంబర్ 9 (మన సాక్షి గొంతుక తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మంజూరైన ఐటిఐ కళాశాలను రోడ్డు పక్కనే ప్రభుత్వ భూమిలో నిర్మించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మంజూరైన ఐటిఐ కళాశాల విద్యార్థులు మరియు అన్ని గ్రామాలకు సెంటర్ పాయింట్ గా ఉండాలంటే విద్యార్థులకు సౌకర్యంగా ఉండాలంటే 254వ సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో రోడ్డు పక్కన ఐటిఐ కళాశాల నిర్మించడం వల్ల విద్యార్థులకు అందుబాటులో ఉంటుందని మంత్రివర్యులు చొరవ తీసుకొని రోడ్డు పక్కనే ఐటిఐ కళాశాలను నిర్మించాలని కోరుతూ విద్యార్థులు మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్మించారు అనంతరం ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మెమోరండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాలు ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పులుకుల సుధాకర్ పాల్గొని ప్రసంగించారు సుధాకర్ మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలంలో 40 గ్రామ పంచాయతీలుగా శివారు గ్రామాలు కలిపి 76 గ్రామాలుగా ఉన్న పెద్ద మండలం కాబట్టి ఐటిఐ కళాశాల మంజూరు చేయటం హర్షనీయమని కానీ ఆ యొక్క భవనాన్ని రోడ్డు పక్కనే ప్రభుత్వ భూమిలో నిర్మిస్తే విద్యార్థులు అందరికీ సౌకర్యంగా ఉంటుందని అన్ని గ్రామాలకు దగ్గరగా ఉంటుందని వెంటనే ఈ విషయాన్ని పరిశీలించి ఐటిఐ కళాశాల భవనాన్ని నిర్మించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ యొక్క విషయంపై మంత్రిగారు చొరవ తీసుకొని ఈ యొక్క సమస్యను పరిష్కరించాలని లేనియెడల మండలంలో విద్యార్థులు అందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం నిర్మించాల్సి వస్తుందని హెచ్చరించారు అనంతరం సమస్యలతో కూడిన మెమోరాన్ని ఎమ్మార్వో లూథర్ విల్సన్ కి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కే నవీన్ అధ్యక్షుడు డి జస్వంత్ మౌనిక రేణుక గోపి శ్రీనాథ్ మహేష్ నాగరాజు స్వాతి కెవిపిఎస్ మండల కార్యదర్శి దాసరి మహేందర్ అధ్యక్షులు సోమపువ్వ రాము గంట కృష్ణ స్వాతిముత్యం వీరస్వామి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# టీజేయూ నిర్వహించే మీట్ ది ప్రెస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## టీజేయూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా



సెప్టెంబర్ 9 మన సాక్షి గొంతుకతెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్,వర్కింగ్ జర్నలిస్ట్ అనుబంధం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ అమీర్ పేట హొటల్ ఆదిత్య పార్క్ లో గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్న,మీట్ ది ప్రెస్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ లీగల్ అడ్వైజర్,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు,తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు విచ్చేస్తున్నారని కావున యాదాద్రి జిల్లాలోని అన్ని మండలాల నుంచి జర్నలిస్టలు హాజరై మీట్ ది ప్రెస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు,

# వామ్మో ఇది పల్లె వెలుగు బస్సు ఏనా......

## సోలిపురం కాకరవాయి గ్రామాలకు అదనపు సర్వీస్ బస్సు వేయాలని ప్రజల విజ్ఞప్తి




తిరుమలాయపాలెం సెప్టెంబర్ 9 (మన సాక్షి గొంతుక) ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పరిధిలోని సోలిపురం కాకరవాయి రఘునాధపాలెం హైదర్ సాయి పేట గ్రామాలకు రవాణా సౌకర్యార్థం నడిపిస్తున్న పల్లె వెలుగు బస్సులను ప్రయాణికుల సౌకర్యార్థం అదనపు సర్వీసులను నడపాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు పల్లె వెలుగు బస్సుల ద్వారా పట్టణానికి వివిధ రకాల వ్యాపారం నిత్యం ఉద్యోగాల నిమిత్తం స్కూలు కాలేజీలను నిమిత్తం నిత్యం మండల వ్యాప్తంగా అనేకమంది ప్రజలు పల్లె వెలుగు ద్వారా ఖమ్మానికి చేరుకుంటున్నారు ముఖ్యంగా ఉదయం పూట ప్రయాణించే పల్లె వెలుగు బస్సులలో మార్పులు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థులు రైతులు కోరుచున్నారు ఉదయం పూట కాకరవాయి నుండి పైనంపల్లి బచ్చోడు మీదుగా నడిపే 8 గంటల సర్వీస్కు అదనంగా మరోసారి నడపాలని విద్యార్థులు కోరుతున్నారు జూపెడ పైనంపల్లి రాజారం బచ్చోడు తండా ఆర్ అండ్ బి రోడ్డు రహదారి ప్రక్కల వి స్తారంగా రోడ్డుకు ఇరువైపులా చెట్లు అల్లుకోవటంతో బస్సు ప్రయాణించాలంటే చాలా ఇబ్బందికరంగా ఉందని బస్ డ్రైవర్ వాపోతున్నాడు వెంటనే ఆర్ అండ్ బి అధికారులు చొరవ తీసుకొని రోడ్డుకి ఇరువైపుల ఉన్న చెట్లను తొలగించాలని బస్సులో ప్రయాణించాలంటే భయమేస్తుందని ఫ్రీబస్ కారణంగా మహిళలు ఎక్కువ శాతం బస్సులో ప్రయాణిస్తున్నారని దానికి తోడు విద్యార్థుల ఆ బస్సులో ప్రయాణం చేయాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు ఉదయం పూట పరిస్థితి కాకరవాయి నుండి ఖమ్మం దాకా నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది సాయంత్రం పూట నైన ప్రశాంతంగా వద్దని అనుకుంటే సాయంత్రం పూట కూడా అదే పరిస్థితి కాలేజీ టైమ్ కంటే ముందే బస్సు బయలుదేరడం కొంతమంది కాలేజీ పిల్లలు ఖమ్మంలో ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఆ టైంలో మరో సర్వీసింగ్ నడిపించవలసిందిగా కోరుచున్నారు మిగతా రోడ్లలో చెల్లె పెల్లి హైదర్ సాయిపేట పరిస్థితి కూడా ఇదే కాలేజీ పిల్లల సమయం లో కూడా మహిళలు అధికంగా బస్సులో ప్రయాణించడం ద్వారా కాలేజీ పిల్లలకు నాన్న అవస్థలు పడుతూ ఫుట్ బోర్డు పై వ్రేలడ పడి ఫుట్ బోర్డుపై ప్రయాణించాల్సి అష్ట కష్టాలు పడుతున్నారు ఫుట్ బోర్డ్ పై ప్రయాణిస్తున్న ప్రయాణికులు ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడితే ప్రాణాలు కోల్పోల్సి వస్తుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వీరి దృష్టిలో పెట్టుకొని అదనపు సర్వీస్ నడిపించాలని ఆయా గ్రామాల ప్రజలు విద్యార్థులు కోరుతున్నారు విద్యార్థుల సౌకర్యార్థం అదన సర్వీసులు నడిపించడం మూలంగా విద్యార్థులకు సమయం కలిసి వస్తుంది అని అధిక జనంతో ప్రయాణించే బస్సుల్లో విద్యార్థులు ప్రయాణించాలంటే భయమేస్తుందని తల్లిదండ్రుల దగ్గర వాపోతున్నారు ప్రభుత్వం ఆర్టీసీ సంస్థ ఇప్పటికైనా స్పందించి మండలంలో సుదూర ప్రాంతాల గ్రామాలకు అదనపు సర్వీసులు నడిపించి వలసిందిగా కోరుతున్నారు.



# ఘనంగా కళోజి నారాయణరావు జయంతి వేడుకలు

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 9 (మన సాక్షి గొంతుక) మండల పరిధిలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాళోజీ నారాయణరావు జయంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం జరుపబడినది . కళాశాల ప్రిన్సిపల్ . ఎస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కళోజి చేసిన సేవలు కొనియాడారు తెలంగాణ పోరాటం గురించి కాలోజి నారాయణరావు జీవిత చరిత్ర గురించి వివరించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చావా వెంకటేశ్వర్లు ఉపేందర్ కె వీరస్వామి జీకే చంద్రమౌళి ఎన్ ఎస్ ఎస్ పి ఓ, పి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు